శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అబ్దుల్‌అజీజ్‌తో ఆనం భేటీ



**నెల్లూరు జూన్ 28, ప్రభాతవార్త-వైద్యం** వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు, మాజీమంత్రి ఆనం.రామనారాయణరెడ్డి బుధవారం నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్‌తో భేటీ అయ్యారు. నగరంలోని మిలటరీ కాలనీలో ఉన్న అబ్దుల్‌అజీజ్ సోదరుడు అయిన షేక్ అబ్దుల్‌జలీల్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సందర్భంగా వారు ఇరువురు ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనంతరం ఆనం.రామనారాయణరెడ్డిని అబ్దుల్‌అజీజ్ శాలువా కప్పి సత్కరించారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు



**నెల్లూరు సిటీ,జూన్28,ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు,జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.సమస్యలకు భయపడకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని ఈద్ అల్ అదా తెలియజేస్తుందని,తమకు ఉన్నదాంట్లో నుంచి ఇతరులకు కొంచెం పెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగజేస్తుందన్నారు.ముస్లింలందరూ ఈ పండుగను సంతోషంతో నిర్వహించుకోవాలని,రాష్ట్ర ప్రజలపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



**నెల్లూరు కార్పొరేషన్,జూన్28,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ముస్లిం సోదర,సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్) పండుగ శుభాకాంక్షలను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.త్యాగం,సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారన్నారు.భక్తి భావం,విశ్వాసం,కరుణ,ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నగర ప్రజలంతఆ ఘనంగా జరుపుకోవాలన్నారు.ఈ పండుగ సోదర భావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని మేయర్ కోరారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**నెల్లూరు జూన్ 28, ప్రభాతవార్త-వైద్యం** బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్ తెలిపారు. గురువారం బ్రకీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఓ ప్రకటనలో ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేదలపట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగ నిరతికి ప్రతీకన్నారు. ఇతరుల పట్ల ప్రతి ఒక్కరు సోదరభావం కలిగిండాలన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారుప. దైవ ప్రసన్నం కోసం తన కిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బాని సంప్రదాయం ప్రతి ఏటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికి అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## సర్వేపల్లిలో యువగళం జయప్రదం చేయాలి



**వెంకటాచలం జూన్ 28 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగే లోకేష్ యువగళం పాదయాత్రను నాయకులు ఎన్టీఆర్ అభిమానులు టిడిపి నాయకులు జయప్రదం చేయాలని సర్వేపల్లి నియోజకవర్గం పరిశీలకులు చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు.జూన్ నెల 1వ తేది నుంచి సర్వేపల్లి నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని ఇప్పటికే జిల్లాలో యువగళం పాదయాత్ర విశేష స్పందన వచ్చిందని సర్వేపల్లిలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,సహకారంతో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గోవాలన్నారు. ప్రజలు స్వేచ్ఛందగా వచ్చి నారా లోకేష్‌కు బ్రహ్మరదం పట్టుతున్నారని రాబోయే ఎన్నికలలో టిడిపి పార్టీ అదికారంలోకి రావడం ఖాయ్యం అన్నారు.యువ నాయకులు లోకేష్ ప్రతి నియోజకవర్గంలో ప్రజలు సమస్యలను తెలుచుకోని పార్టీ అదికారంలోకి రాగనే పాదయాత్రలో ఇచ్చన హమీలను అమలు చేస్తారన్నారు.పంచాయతీ వారిగా నాయకులతో సమీక్ష నిర్వహించి పాదయాత్రలో వివరాలను వివరించారు.ఈకార్యక్రములో మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్,మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయడు రైతు విభాగ నాయకులు రాదాకృష్ణనాయడు,చల్లా నాగార్జున్‌రెడ్డి వల్లూరు రమేష్, మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## హనుమంత సేవలో పాండురంగడు

**కలువాయి జూన్ 27 ప్రభాతవార్త** కలువాయి శ్రీరుక్మిణి పాండు రంగస్వామి దేవస్థానం నందు జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం హనుమంతుని సేవలో శ్రీరుక్మిణి సమేత పాండురంగస్వామిభక్తులకు విశేష అల ంకరణలో దర్శనమిచ్చారు.ఉభయకర్తలుగా మెంటా పవన్,సుమాదురి, మెంటా వెంకటేశ్వర్లు,హేమలత,సోమిశెట్టి చంద్రశేఖర్,మోహనకుమారి,గార్లపాటి రమేష్,లక్ష్మీకుమారి, పెసల హనుమాజి రావు,రత్నకుమారి, దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించగా వారికి అర్చకలు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ శ్రమదాన కర్త కృష్ణం హాజరత్‌బాబు,కోశాదికారి నటకల కిషోర్ కమీటి సభ్యులు కార్యక్రమలను పర్యవేక్షించారు.

# తల్లుల ఖాతాలో అమ్మఒడి నగదు జమ



**నెల్లూరు కార్పొరేషన్,జూన్28,ప్రభాతవార్త** జిల్లాలో 2022-2023 ఏడాదికి సంబంధించి 1,94,842మంది తల్లుల ఖాతాల్లో రూ.292.26కోట్లు అమ్మఒడి నగదును ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జమచేసారని జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ చెప్పారు.బుధవారం ఉదయం వరుసగా నాలుగో ఏడాది అమ్మఒడి నిధులను పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విడుదల చేయగా,నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ ,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,విద్యాశాఖాధికారులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యార్థుల కలలను సాకారం చేయడమే లక్ష్యంగా,ఎక్కడా ఖర్చుకు వెనుకాడకుండా సీఎం అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు.విద్యావ్యవస్థలో అనేక రకాల సంస్కరణలు అమలుచేస్తూ పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె చెప్పారు.

**చదువుకు పేదరికం అడ్డురాకూడదనే అమ్మఒడి......**

విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డురాకూడదని,ప్రతి తల్లి కూడా తమ బిడ్డలను చదివించాలనే అలోచన చేసేలా అమ్మఒడి పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తెలిపారు.పుట్టిన బిడ్డకు అందించే వైయస్సార్ సంపూర్ణ పోషణ నుంచి విద్యార్థి దశవరకు అనేక దశలవారీగా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి బడిలో ఉండాలనే లక్ష్యంతో విద్యావ్యవస్థలో అనేక కార్యక్రమాలను అమలు చేసినట్లు వివరించారు.ప్రతి తల్లి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి మెరుగైన విద్యను వారికి అందించాలని పిలుపునిచ్చారు.తొలుత అమ్మఒడి నగదుకు సంబంధించి మెగా చెక్కును విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని,సమగ్ర శిక్షణ ఏపీసీ ఉషారాణి,డిప్యూటీ డీఈవో లక్ష్మీప్రసూన,విద్యాశాఖ అధికారులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**నెల్లూరు,జూన్28 ప్రభాతవార్త-విద్య** నేటినుండి వచ్చేనెల 2 వరకు నూజివీడులోని డిఆర్ సేడియంలో నిర్వహించనున్న అంతర్‌జిల్లాలబాస్కెట్‌బాల్ జూనియర్ బాలురు, బాలిక టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జ ట్టు ఎంపికనలు బుధవారం నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి గాదం వా సు ఈ సందర్భంగా మాట్లాడుతు జిల్లా జట్టుకుఎంపికైన వారు రాష్ట్ర పోటీల్లో సత్తా చాటాలని ఆకాం క్షిం చారు. ఈ జ ట్టుకు కెప్ట న్‌గా సిహెచ్.హావీష్, కోచ్ గా వి.చైతన్యను వ్యవహారించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, భగత్, సునీత్, ఆర్యన్, రామ్‌చరణ్, రేహాన్, లక్ష్మీనరసింహా, మనీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విఎస్‌ఎస్‌లకు పూర్వవైభవం -డిఎఫ్‌వో



**చేజర్ల,జూన్28ప్రభాతవార్త:** వనసంరక్షణసమితులకు పూర్వవైభవం రానుందని జిల్లా అటవీశాఖాధికారి ఆవుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం రాత్రి ఆదూరుపల్లి ఠాణాను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అటవీశాఖ, వనంరక్షణసమితిల ఆధ్వర్యంలో పెంచిన ప్లాంటేషన్లలో 1.75మె ట్రిక్‌టన్నుల కలపకు టెండర్లు పిలిచామన్నారు. టెండరుదారులు సిండికేట్ కాకుండా నివారించేందుకు ఇ-ఆక్షన్ ద్వారా టెండరు పిలిచామని, టన్నుకు 3460రూపాయల వంతున వనం టింబర్‌లైన్స్ డిపార్ట్‌మెంట్ వారు ఎక్కువ టెండర్‌కోడ్ చేశారన్నారు. ఇందుకోసం 11కోట్ల రూపాయలను అటవీశాఖకు డిపాజిట్ చేశారన్నారు. అటవీశాఖామంత్రి, పిసిసిఎఫ్‌ల అనుమతితో ఈ ప్లాంటేషన్లను కొట్టడం, వాటి స్థానంలో నూతన ప్లాంటేషన్లను ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నామన్నారు. విఎస్‌ఎస్‌ల ఆధ్వర్యంలో పెంచిన నర్సరీల్లో వచ్చే సొమ్ములో 50శాతం అటవీశాఖకు, మిగతా 50శాత వనసంరక్షణాసమితిల గ్రామాల అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. అడ్డంకులన్నింటినీ అధిగమించి ఇప్పటికే 40లక్షల రూపాయల విలువచేసే కలపను సంబంధిత కంపెనీలకు పంపామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందితో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. అటవీసంరక్షణా చర్యల్లో భాగంగా ఈఏడాది మంటలను అధికశాతం అదుపుచేయగలిగామన్నారు. సాధారణంగా వేసవికాలంలో అటవీ ప్రాంతంలో చెట్లకు నిప్పంటించే ముఠా వారి పనులు సులభతరం చేసుకునేందుకు తగులబెట్టేవారని, దాన్ని నివారించేందుకు బేస్‌క్యాంప్, స్ట్రైకింగ్ ఫోర్సులతోపాటు తమ సిబ్బందిని కూడా ఏర్పాటుచేయడంతో ఫైర్ కంట్రోల్ చేయగలిగామన్నారు. ఎర్రచందనం అక్రమరవాణాను జిల్లాలో పూర్తిస్థాయిలో నివారించగలిగామన్నారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా వేటగాళ్ళను అటవీప్రాంతంలో తిరగనివ్వకుండా నిఘా ముమ్మరం చేశామన్నారు. ఆత్మకూరు రేంజ్‌లో పెద్దపులి ఉందని, దాని కదలికలు పరిశీలించేందుకు సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటుచేశామన్నారు. దుప్పి,జింక,కముజులాంటి వన్యమృగాలను వేటాడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిప్యుటిరేంజ్ ఆఫీసర్లు ఖాజారసూల్, బాలు, ఫారెస్టర్లు , బీట్‌ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఔత్సాహిక మహిళలకు రుణాలు

చేజర్ల,జూన్28ప్రభాతవార్త: పొదుపుమహిళల్లో ఔత్సాహిక మహిళాపారిశ్రామికులను గుర్తించి వారికి రుణాలిచ్చేందుకు అన్నీ చర్యలు చేపడుతున్నామని డిఆర్‌డిఏ పిడి కె.వి.సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం చేజర్ల వైఎస్‌ఆర్‌క్రాంతిపథకం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యాపారాభివృద్ధికోసం చేపట్టే ప్రాజెక్టు ,అందుకు సంబంధించిన రుణాల, నిర్వహణ తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. మండలంలో 54మంది ఔత్సాహిక మహిళలను గుర్తించామని, బ్యాంకు మేనేజర్లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలు పూర్తిస్తాయిలో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ కార్యకమాలు ఏర్పాటుచేశామని ఆయన తెలిపారు. పొదుపు రుణాలు, చెల్లింపులు, సంఘబంధాలు, సంఘమిత్ర పనితీరు తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ ఏసి వెంకటేశ్వర్లు, ఏపిఎం సి.హెచ్.సుజన, ఆదూరుపల్లి, మాముడూరు, చేజర్ల ఆంధ్రప్రగతి బ్యాంకుల మేనేజర్లు, సిసిలు, వివోఏలు, సంఘమిత్ర కార్యాలయ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలు అడ్డుకున్న గ్రామస్తులు



**సంగం జూన్ 28 ప్రభాతవార్త** సంగం బీరాపేరు వంతెన వద్ద ఇసుక లారీలను సంగం రైతులు,గ్రామస్తులు అడ్డుకున్నారు. అధికలోడుతు వస్తున్న ఇసు వాహనాలతో బీరాపేరు వంతెన దెబ్బతింటుందని దాని వల్ల రైతులకు చాలా ఇబ్బంది కలుగుతుందని వారు పేర్కున్నారు. ఇసుకరీచ్‌కి వేళ్లే రహదారిలో నీళ్ళు చల్లక దుమ్ముతో పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓవర్ లోడుతో ఇసుక లారీలు వెళితే అడ్డుకుంటామని హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ పథకాలు



**కలువాయి జూన్ 27 ప్రభాతవార్త** జగనన్న సంక్షేమపథకాలు అర్హత కలిగిని ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తెలుగురాయపురం గ్రామంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జడ్‌పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డితో కలిసి రాంకుమార్‌రెడ్డి ప్రారంభించారు. గడగడపకు తిరుగుతు జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాలు లబ్ధిదారులకు ఏమేరకు అందేయో ఎంత వరకు లబ్ధిపొందుతున్నారో వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 2024లో రానున్న ఎన్నికలలో జగనన్న ప్రతి ఒక్కరు తోడుగా నిలిచి ఆదరించాలని ఆయన కోరారు. ముందుగా గ్రామంలోకి వచ్చిన రాంకుమార్‌రెడ్డికి గ్రామస్తులు నాయకులు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, గ్రామ సర్పంచ్ వద్దిబోయిన రమణమ్మ,ఎంపిటిసి వద్దిబోయిన ప్రభావతమ్మ, సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి, మాజీ నీటి సంఘం అద్యక్షులు వద్దిబోయిన పెద చెంచురెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ చిన చెంచురెడ్డి, ఉపసర్పంచ్ పబ్బు వెంకటసుబ్బయ్య, పోలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి,మెట్టుకూరు వెంకటసుబ్బారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

## శాకాంబరి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, జూన్ 28 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ ఆషాడ మాస బుధవారం సంద ర్భంగా భక్తులకు శాకాంబరి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్ర ంమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా గురజాలలో ఏఎస్‌డబ్ల్యూగా పనిచేస్తున్న టీవీ సుజాత కుమారి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారను: ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ,జూన్28,ప్రభాతవార్త** ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదని నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజనకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.తాను పార్టీ మారతానని టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పడాన్ని ఆయన ఖండించారు.ఇటువంటి అభూత కల్పనలు,అవాస్తవ విషయాలను ప్రచారం చేయడం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికే చెల్లిందన్నారు.లేనిపోనివి కల్పించి సమావేశంలో మాట్లాడటం సరికాదన్నారు.వైసీపీ అధినేత,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తనను నమ్మి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని ప్రజలు మెజారిటీతో ఎంపీగా గెలిపించారని గుర్తుచేశారు.అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించి తనపై నమ్మకాన్ని ఉంచారని తెలిపారు.ఎట్టిపరిస్థితుల్లోనైనా వైసీపీ అభ్యర్థిగానే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో బరిలో ఉంటానని స్పష్టంచేశారు.ఒక పథకం ప్రకారం టిడిపి అసత్యాలను ప్రచారం చేస్తుందన్నారు.ప్రజలను అయోమయానికి గురిచేసి తనకు,పార్టీకి నష్టం కలిగించాలనే ఉద్దేశంతోనే ఇలాంటి ప్రచారాలను చేస్తున్నారని టిడిపి నేతలపై మండిపడ్డారు.టిడిపి మైండ్ గేమ్ ఆడుతుందని,దీనిని ఎవరు నమ్మబోరని విశ్వాసం వ్యక్తం చేశారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అమలు పరుస్తున్నారని తెలిపారు.ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని,దీనికి గత నాలుగేళ్లలో జరిగిన పలు ఎన్నికల్లో లభించిన ఆదరణే ఉదాహరణ అని తెలిపారు.రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ధీమా వ్యక్తం చేశారు.టిడిపి నేతలు కుయుక్తులతో లబ్ధిపొందాలి కలలుకంటున్నారన్నారు.ప్రజలచేత ఎన్నోసార్లు తిరస్కరణకు గురైన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఇంకా జ్ఞానోదయం కాలేదని,అందుకే ఇటువంటి తెలివిలేనిమాటల మాట్లాడుతున్నారన్నారు.జిల్లా ప్రజలే కాదు రాష్ట్ర ప్రజలు కూడా వీరి మాటలను నమ్మబోరని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## అంకమ్మ తల్లి తిరునాళ్ళ వేడుకలు



**విడవలూరు, జూన్ 28, ప్రభాతవార్త** విడవలూరు గ్రామ దేవతగా వెలసియున్న శ్రీ అంకమ్మ తల్లికి 30వ తేదీ నుంచి జులై 3వ తేదీ వరకు తిరునాళ్ళ మహోత్సవ వేడుకలు జరగ నున్నట్లు పాశం అమర్నాధ్‌రెడ్డి, కాకు మధుసూదన్, గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతి ఏడాది జరిగే విధంగానే ఈసారి కూ డా అంకమ్మ తల్లి ఉత్సవాలు వివిధ రకాల వేషధారణలతో మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ అత్యంత వైభవంగా గ్రామ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నా రు. ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## రాపూరులో ఏపిటిఎప్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**రావూరు, జూన్28ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సంఘమైన ఏ పి టి ఎప్ సభ్యత్వ నమొదు కార్య క్రమం బుదవారం నిర్వహి ంచారు. మండల ంలో రెండు టీములు ఏర్పాటు చేసి ఈ సభ్యత్వ నమొదు 20 మంది యూనియన్ నాయకులు నిర్వహిం చారు. మండలంలో మొత్తం 108 మందిచే సభ్యత్వ నమొదు నిర్వహిం చారు.అందులో 98 డీఎస్సీ ఉపాధ్యాయులు, టైం స్కేల్ ఉపాధ్యాయులు ఏప్రిల్ నెల,జూన్ నెల జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు నాయకులు తెలిపారు. ఉద్యోగుల యొక్క సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అముల చేయాలని, ఉపాధ్యాయులకు భోదనేతర పనులు అప్పచెప్పరాదని, సకాలంలో ఆర్థికపరమైన జెడ్పిఎఫ్ లోన్స్ ఏపిజిఎల్ఐ లోన్స్ మరియు ఈఎల్ నగదు సకాలంలో చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 2008 డీఎస్సీ ఉపాధ్యాయుని రెగ్యులర్ చేయాలని,98 డిఎస్సీ ఉపాధ్యాయుల జీతాలు సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ పి టి ఎప్ రాష్ట్ర కౌన్సిలర్ కె.హజరత్తయ్య, రియాజ్, మండల ఆద్యక్షుడు ఎస్ డీ ఆక్రమ్, ప్రదానకార్యదర్శి సిహెచ్ తులసీ కృష్ణ, మండల నాయకులు కె.రమణయ్య, కె. పరంధామయ్య, పి. అల్లాబక్షు, పి ఎగ్బాల్ ఆలి, కోటేశ్వర రావు, ఫిరోజ్, తులసీ రామ్ సింగ్, సతీష్ కుమార్,నాగేంద్ర కుమార్, సతీష్ కుమార్ గుప్తా, డి. సుబ్బయ్య తదితరులున్నారు.

## రాష్ట ప్రజలను మోసగిస్తున్న అధికార ప్రతిపక్షాలు




**రావూరు, జూన్28ప్రభాతవార్త:** రాష్ట ప్రజలను అధికార,ప్రతిపక్ష పార్టీలు మోసగిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతా మోహన్ తెలిపారు. బుదవారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి రాపూరు రెవెన్యూ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు.రాష్ట విభజన ఇప్పటికి రెండు సార్లు జరిగిందని, తోలిసారి విభజనలో అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి రాజధాని ఈ ప్రాంతంలో రాకుండా అడ్డుకున్నారని, 2013 విభజనలో 2014లో అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబు నాయుడు ఆయన పుట్టి పెరిగిన చిత్తూరు జిల్లాలో కాకుండా అమరావతిలో రాజధాని అని ఈ ప్రాంత ప్రజలను మొసం చేసారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖలో రాజధాని అంటూ మోసం చేస్తున్నారని తెలిపారు. 300 సంవత్సరాల క్రింతమే కాలజ్ఞాని బ్రహ్మం గారు వెంకటగిరిలో రాజధాని వస్తుందని తెలిపారన్నారు. రాపూరు నుండి ఏర్పేడు వరకు సుమారు 1 లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి ఈ ప్రాంతంలో వుండటం రాజధానికి అనుకూలించే విషయమని,దీంతో పాటు తిరుపతిలో పలు యూనివర్శిటీలు, అంతర్జాతియ విమానాశ్రయం, జాతియ రహదారులు, పలు విభాగాలతో కూడిన అత్యాధునిక ఆసుపత్రులు వున్నాయని వెంటనే ఈ ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేయాలనిఆయన కోరారు. ఈ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారని వెంటనే రైతులకు గిట్టుబాటుధరల కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు రాష్టంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓబిసి కార్పోరేషన్లు తిరిగి ప్రారంబించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలనితాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్టంలో నెలకోని వున్న అనేక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీనివాసుల రెడ్డి, సైదాపురం, కలువాయిమండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షులు క్రిష్ణయ్య, మస్తాన్ బాబు,పిసిసి డెలిగెట్ చిన్నయ్య, యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ సుమంత్, షరీప్,పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## పేద విద్యార్థుల్ని దత్తత తీసుకొని సంరక్షిస్తున్న బిపిఎస్ బెజవాడ దంపతులు



**కావలి, జూన్ 28 ప్రభాతవార్త:** కావలి పట్టణానికి చెందిన బిపిఎస్ సంస్థ అధినేతలు బెజవాడ ప్రకాష్‌రావు, శకుంతుల దంపతులు సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న ముగ్గురు పేద విద్యార్థుల్ని దత్తత తీసుకొని వారి ఆలనాపాలనా చూడటం ఎంతైనా అభినందనీయమని సంయుక్త సేవా సంస్థ బాధ్యులు తెలిపారు. కావలి సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం బిపిఎస్ దంపతులు సంరక్షిస్తున్న వారిలో విద్యార్థి ఈశ్వర్ పుట్టిన రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు, గౌరవ సభ్యులు విశ్రాంత అధ్యాపకులు యం.వి.యన్.ప్రసాద్‌రావులు మాట్లాడారు. కావలి బిపిఎస్ సంస్థ అధినేతలు బెజవాడ ప్రకాష్‌రావు దంపతులు తండ్రి లేని ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకొని చదివించడమే కాకుండా వారి జీవనాధారం కోసం ప్రతి నెల నిత్యావసర వస్తువులు, బియ్యం అందిస్తున్నారన్నారు. ఈ ముగ్గురు పేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వారి పేర్లతో ఒక్కొక్కరికి ప్రతి నెల వెయ్యి రూపాయలు పోస్టాఫీసులో జమ చేస్తూ మానవత్వాన్ని చాటిచెప్పారన్నారు. వారు దత్తత తీసుకున్న వారిలో ఒకరైన ఈశ్వర్‌కు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. బెజవాడ దంపతులకు ధన్యవాదాలు తెలిపారన్నారు. ఈశ్వర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ సంరక్షణలో వున్న విద్యార్థులందరూ బాగా చదువుకొని దాతలకు, సంస్థకు మంచిపేరు తేవాలని కోరారు.

## గోవద చేస్తే కఠిన చర్యలు



**ఉదయగిరి జూన్ 28 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలో జరుగనున్న బక్రీదును పురస్కరించుకొని ముస్లీం మత పెద్దలతో సిఐ వి.గిరిబాబు సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుత బక్రీద్ వేడుకలలో గోవద నిర్వహిస్తే చరపం ంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఉదయగిరి సర్కిల్ పరిధిలోని సీతారామపు రం,వరికు ంటపాడు,దుత్తలూరు , మండలాలలో ఎక్కడైనా గోవద నిర్వహించకుండా బ క్రీద్ వేడుకలు భకి్త శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా 5 గోవులను సంరక్షించి స్టేషన్‌కి తరలించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశం అనంతరం ముసీ ్లం మతపెద్దలు ,వైసిపి నాయకులు ఉత్తమ పురస్కారం అందుకున్న సిఐని ప్రత్యేకంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి పెద్ద మసీదు మతపెద్దలు,నాయకులు పాల్గోన్నారు.

## వైద్యం కోసం కాకర్ల ఆర్థిక సహాయం



**ఉదయగిరి జూన్ 28 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉదయగిరిలో కాకర్ల ట్రస్టు అదినేత కాకర్ల సురేష్ విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న షేక్.రషీద్‌ను పరామ ర్శించి అతని ఆరోగ్యానికి ఆర్థిక సహా యంగా 20 వేల రూపాయాలు అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో కాకర్ల సునీల్ టిడిపి నాయకులు షేక్ రియాజ్,షేక్ హుస్మాన్ ఆలీ, షేక్ నూరుల్లా, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## ఉప్పలపాడులో పారిశుధ్యచర్యలు



**డవలేటివారిపాలెం జూన్ 28, ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో క్రమం తప్పకుండా పారిశుధ్యచర్యలు చేపట్టారు. సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు అపరిశుభ్రతపై అప్రమత్తమవుతున్నారు. ఇందులో బాగంగానే మంగళ బుధవారాలలో సైడు డ్రెయిన్లు పూడిత తీత,సంప్ క్లీనింగు తదితర చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం అన్నారు.ముందుస్తు చర్యలు చేపడితే అనారోగ్యం నుంచి తప్పించుకోవచ్చున్నారు. తద్వారా అనేక కష్టనష్టాలను ఎదుర్కొవచ్చున్నారు.ప్రజలంతా పరిశుభ్రతను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పారిశుధ్యసిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం

**అల్లూరు, జూన్ 28 ప్రభాతవార్త:** అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. గాంధీ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఉస్మాన్ షరీఫ్, పాండురంగారెడ్డి, మాధవ్, బత్తుల మోహన్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మాధవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన నాయకులు,అభిమానలు



**ఉదయగిరి జూన్ 28 ప్రభాతవార్త:** ఉదయగిరికి వైసిపి అదిష్టానం నియో జకవర్గం ఇన్‌చార్జిగా మేకపాటి రాజగో పాల్‌రెడ్డిని నియమించడం జరిగింది. ఉదయగిరి నియోజకవర్గంలో కొన్ని నెల లగా ఉన్న సంది గ్ధతతకు తెరదించుతు మేకపాటి కుటుంబం నుండి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని నియోజకవర్గం ఇన్‌చా ర్జిగా నియమించడంతో మేకపాటి కుటుంబంలో మరోసారి రాజకీయ సందడి నెలకొంది.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 8 మండలాలల వైసిపి నాయకులు,కార్యకర్తలు,అధికారులు రాజగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వచ్చిన వారితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. నియోజకవర్గ పరిస్దితిపై చరి ్చంచారు.రాబోయే రోజులలో కార్యచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు.గడపగడపకు కార్యక్రమాన్ని త్వరలోనే ఎక్కడ నుండి ప్రారంభించేది ప్రకటిస్తామని తెలిపారు.ఉదయగిరి సెంటర్‌లో కార్యకర్తలు,అభిమానులు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్త పరచారు.

## మండల సర్వసభ్య సమావేశం

**అల్లూరు, జూన్ 28 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలాధ్యక్షురాలు దర్శిగుంట శశిరేఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో శ్రీదేవి, తహశీల్దార్ చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. అనంతరం మండలాధ్యక్షురాలు శశిరేఖ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో మంచినీరు, కరెంటు సమస్యలు వున్నాయని ఎవరైనా ఈ సమస్యలపై అధికారులకు ఫోన్లు చేస్తే సకాలంలో స్పందించాలని కోరారు. కరెంటు స్తంభాలకు దగ్గరగా వున్న చెట్లను తొలగించాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎంపిడివో మాట్లాడుతూ హౌసింగ్‌కు సంబంధించి 21 లేఅవుట్లు నుడాలో మంజూరై వున్నాయని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం జులై 1 నుండి ఆగస్టు వరకు షెడ్యూల్ చేయబడిందని తెలిపారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు సురేంద్ర, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, వ్యవసాయాధికారి పి.వేణుగోపాలరావు, ఎపియం ప్రసాద్, హౌసింగ్ ఎఇ జలీల్, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పోరేట్‌కు కొమ్ముకాస్తున్న రాష్ట్రప్రభుత్వం



**వింజమూరు, జూన్28ప్రభాతవార్త:** కార్పోరేట్ విద్యాసంస్థల ధనదా హానికి కొమ్ముకాస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి హేయనీయమని అఖిలభారత విద్యాపరిషత్ జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక ఎబివిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఈ ప్రభుత్వం, విద్యాశాఖామంత్రి, విద్యాశాఖాధికారులు ఈరాష్ట్రంలో విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని దుమ్మెత్తిపోశారు. వింజమూరులో ప్రవేటు విద్యాలయాల్లో విద్యను వ్యాపారం చేస్తున్నారని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యాశాఖాధికారి ఎబివిపి నేతలు ఫిర్యాదు చేస్తే కనీసం తనిఖీలకు వెళ్ళకపోగా అటువైపు కన్నెత్తికూడా చూడకపోవడం దారుణమన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన ప్రస్తుత తరుణంలో కార్పోరేట్ విద్యాలయాలు అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నా రన్నారు. సరైన సదుపాయాలు , మౌళిక వసతులు లేకుండా విద్యను వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు .ప్రవేటు, కార్పోరేట్ కళాశాలల్లోనే యూనిఫాం, పుస్తకాలు విక్రయిస్తూ షాపింగ్‌మాల్స్‌ను తలపించేలా వ్యాపారం చేస్తుంటే విద్యాశాఖాధికారులు కళ్ళులేని కబోదుల్లా చూస్తున్నారన్నారు. కార్పోరేట్, ప్రవేట్ విద్యాసంస్థలు ఇంత చేస్తున్నా వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకొనకపోవడం ఏమిటిన ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పాఠశాలల్లో, కళాశాలల్లో సరైన వసతులు , సదుపాయాలు కల్పించడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యావ్యవస్థపై కఠినమైన చట్టాలు తెచ్చి సరైన మార్గంలో పెట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, విద్యార్థిసంఘ నాయకులు శశి, వినోద్, విష్ణు, గణేష్, శ్రీనివాసులు, రాజు, శ్రీరాం , మదన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన వింజమూరు వైసిపి నాయకులు



**వింజమూరు, జూన్ 28 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ గా నియమితులైన రాజారెడ్డిని వింజమూరు వైసిపి నేతలు కలిశారు. గురువారం నుండి జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైసిపి నాయకులు ,కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామన్నారు .ఇన్‌చార్జ్ గా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ కన్వీనర్‌లు గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, నాయకులు బండి కృష్ణారెడ్డి, మందాది గోవిందరెడ్డి , చీమల హజరత్‌రెడ్డి, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి,గణపం చెన్నారెడ్డి ఆధ్వర్యంలో చిలకల మల్లిఖార్జునరెడ్డి, అంకినపల్లి చెంచుకృష్ణారెడ్డి లు మేకపాటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబుకి ఎన్నికలు వస్తుంటే దళితులు గుర్తుకొస్తారు



**కొడవలూరు జూన్ 28 ప్రభాతవార్త:** చంద్రబాబుకి ఎన్నికలు వస్తున్నాయి అంటేనే అన్ని దళితులు ఒక్కసారిగా గుర్తుకొస్తారు అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో మరియు మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలోని లబ్ధిదారుల కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, వాటికి సంబంధించిన కరపత్రాలు అందజేయటం జరిగింది. అంతేకాక స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన చేతుల మీదగా ఇల్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 71వేల సచివాలయ పరిధిలో 81వేల 7వందల గడలపు తోక్కాం అని తెలిపారు. చంద్రబాబుకి ఎన్నికలు వస్తున్నాయి అంటేనే అన్ని కులాల వారు వర్గాల వారు ఒక్కసారిగా గుర్తుకొస్తారు అని పేర్కొన్నారు. అంబోతు అచ్చుయ్యనాయుడు దళితులకు సంబంధించిన సమావేశాని ఏర్పాటు చేశారని ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పాల్గోనలేదని వారు వ్యగ్యంగా మాట్లాడారు. ఇదే చంద్రబాబు నాయుడు ప్రతికా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దళితులుగా పుట్టాలని ఎవ్వరు కోరుకోరు మాట్లాడింది వస్తవమా.! కాదా.! అని వెల్లడించారు. ఏ నాయుకుడు కూడా ఇలా మాట్లాతారా అని ఎదేవ చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, జెడ్పీటీసీ సరోజనమ్మ, తహసీల్దారు రమాదేవి, ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్ధసారధి, హౌసింగ్ ఎఇ సురేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఓ వసంతకుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, వ్యవసాయ అధికారి లక్ష్మీ, య విఆర్ఓ , కార్యదర్శి , గ్రామ సర్పంచ్, మండల వైసిపి నాయకులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## బాధితురాలికి కాకర్ల ఆర్థికసాయం



**వింజమూరు, జూన్28ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీపరిధిలోని వెల మబజారుకు చెందిన చిట్టినేని ఉమామ వాశ్వరికాలికి గాయమై కొంతకాలంగా మంచానికి పరిమితమైంది. ఈమె పరిస్థితిని తెలుసుకున్న కాకర్ల ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ స్పందించి బాధితురాలికి 25వేల రూపాయలను అందజేశారు. ఉమామ హేశ్వరికి సర్జరీ చేయించాలని వైద్యులు చెప్పారని ఆమె కుటుంబ సభ్యులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారని పలువురు సురేష్‌కు తెలుపగా ఆయన వెంటనే ట్రస్ట్ ప్రతినిధులచే బాధితురాలి వివరాలను సేకరించి ఆమెకు ఆర్థికసాయం అందజేశారు. బాధితురాలు ట్రస్ట్ చైర్మెన్ సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వాటర్‌ప్లాంట్ ప్రారంభం



**వింజమూరు,జూన్28ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కల వారిపాళెంలోని వాటర్‌ప్లాంట్‌ను బుధవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలోని వాటర్‌ప్లాంట్ కొద్ది నెలల క్రితం మరమ్మత్తులకు గురైందన్నారు. మరమ్మత్తులకు అధికమొత్తంలో వెచ్చించాలని మెకానిక్‌లు తెలపడంతో గ్రామంలో నెలకొన్న సమస్యను సురేష్‌కు తెలపడంతో వెంటనే స్పందించి 50వేల రూపాయలను అందజేశారు. సురేష్ చేసిన సహాయానికి గ్రామస్తులమంతా రుణపడి ఉంటామన్నారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ ఏర్పాటు నుండి నియోజకవర్గంలో తనవంతు సాయమందిస్తూ ఉడతాభక్తిగా సేవలందిస్తున్నా నన్నారు. తన సంపాదనలో కొంతమేర ఈప్రాంత అభివృద్ధికి వెచ్చిస్తానన్నారు. ఈకార్యక్రమంలో బయపురెడ్డి రాంకోటారెడ్డి, బయపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, లెక్కలవారిపాళెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళ అరెస్ట్

**వింజమూరు,జూన్28ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీపరిధిలో అశోక్‌నగర్ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై వింజమూరు ఎస్ఐ కోటిరెడ్డి తన సిబ్బందితో దాడిచేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుండి 4500రూపాయలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

## దేశంలో జగన్మోహన్‌రెడ్డి పాలన భేష్



**మర్రిపాడు, జూన్28ప్రభాతవార్త:** భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిపరిపాలన భేష్‌గా ఉందని మండల వైసిపి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి వైసిపి కార్యాలయంలో మండల వైసిపి నాయకులు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన అమ్మఒడి, విద్యాకానుక, జగనన్న వసతి దీవెన, నాడు-నేడు పథకాలు, విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు చేశారన్నారు. దేశంలో ఈ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యపాలన ప్రజల ముంగిటకు తీసుకురావడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు . ఇటీవల చేపట్టిన జగనన్న సురక్ష పథకం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఒక కుటుంబంలో అవసరమైన 11రకాల ధృవపత్రాలను నేరుగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటికి వెళ్ళి అవసరమైన వారికి అందిస్తుండడం రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ జరగలేదన్నారు . అలాంటి పథకమే జగనన్న సురక్ష అని ఈకార్యక్రమం పేద ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరగలేనివారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అడుగులువేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతోశ్రమిస్తున్నాడన్నారు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకొని ఆసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడి్డ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. 200కోట్ల విలువచేసే కాలేజీని ప్రజా శ్రేయస్సుకోసం ప్రభుత్వానికఅందించి తమ సహృదయాన్ని చాటుకున్నారన్నారు. ఉదయగిరి, ఆత్మకూరు మెట్టప్రాంతాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న కుటుంబం మేకపాటి కుటుంబమన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలను దగ్గర చేసి ప్రతి ఒక్కరికి లబ్ధిచేకూరాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం జగనో ్మహన్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. ఈప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి నాయకులు గువ్వల వెంగళరెడ్డి, ఎం.నాగేశ్వరరావ్, చంద్రా నారాయణస్వామి, జి.తిరుపతినాయుడు, పొంగూరు సుధాకర్, జయరామిరెడ్డి, గ్రామస్థాయి నాయకులు మాదాల సుబ్బారావు, వెంగయ్య, సోషల్‌మీడియా నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు .

## కొండారెడ్డిపాలెంలో ఘనంగా అక్షరాభ్యసన



**డవలేటివారిపాలెం జూన్ 28, ప్రభాతవార్త:** మండలంలోని కొండా ెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం చిన్నారుల కు అక్షరా భ్యసన కార్యక్రమాన్ని ఘన ంగా నిర్వహించారు. ప్రధానో పాధ్యా యులు మన్నం మాధవరావు అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రవికుమార్, మల్లిఖార్జున్, కాంప్లెక్స్ చైర్మన్ బి.మాధవరావు, విద్యాకమిటీ చైర్మన్ పులి మాధవరావు,సర్పంచ్ నరసింహం తదితరులు పాల్గొని అక్షరాభ్యసన కార్యక్రమాన్ని హుందాగా నిర్వహించారు.పలువురు విద్యార్డులకు అక్షరాభ్యసన చేయించారు. ఈ సందర్భంగా ఎంఈవో రవికుమార్ మాట్లాడుతూ చిన్నారులను విద్యాభ్యాసానికి మానసిక ప్రేరణ కలిగించాలని సూచించారు.విద్యపట్ల మమకారాన్ని కలిగించి విద్యాభ్యాసంకు అంకురార్పణ చేయాల్సిన బాధ్యత ప్రధానంగా ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. కాంప్లెక్స్ చైర్మన్ బీరకాయల మాధవరావు మాట్లాడుతూ చిన్నారులు మనసెరిగి బోధనా పద్దతులు చేపట్టాలని సూచించారు.విద్యార్డుల సహచర్యం పట్ల చిన్నారుల ఆసక్తి పెంచెందుకు కృషిచేస్తే డ్రాపవుట్స్ బెడద తప్పుతుందన్నారు.తొలుత ఆటపాటల ద్వారా విద్యాబోధనను అమలు చేయాల న్నారు. ప్రధానోపాధ్యాయులు మన్నం మాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్డులకు అందిస్తున్న పథకాలపట్ల తల్లిదండ్రుల దృష్టిమరల్చాలన్నారు.ప్రభుత్వ పథకాలును సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ కార్యక్రమంలో ఉపాధ్యాయిని గీతామాధురి, అంగన్‌వాడీ టీచరు వెంకటరమణమ్మతోపాటు పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ముత్తుకూరు తహశీల్దార్‌గా బాలకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరణ



**ముత్తుకూరు, జూన్28,ప్రభాతవార్త:** ముత్తుకూరుతహశీల్దార్‌గా బాలకృష్ణారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తే ఏ ఒక్క అర్జీ దారులు కార్యాలయం చుట్టూ తిరగకుండా చూసే బాధ్యత తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు.

## రాష్ట్రీయ పశుబీమా పథకం పాడి రైతులకు వరం



**ఇందుకూరుపేట, జూన్ 28, ప్రభాతవార్త** రాష్ట్రీయ పశు భీమా పథకం పాడి రైతులకు వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఇందుకూరుపేట బిల్లు-2 గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా రూ.20వేలు విలువ గల ముర్రాజాతి కుర్ర దూడను రైతుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ పశు భీమా పథకం ద్వారా రైతాంగానికి అనేక లాభాలు ఉన్నాయన్నారు. రైతులు సంబంధిత పశువైద్య కేంద్రాల ద్వారా ఈ విషయమై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా రైతాంగానికి అమలవుతున్న వివిధ పథకాలను వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట పశుసంవర్ధకశాఖ ఏడీ మురళీకృష్ణ, రైతులు, పశుసంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 30న ఇందుకూరుపేటకు ఎమ్మెల్యే ప్రసన్న

**ఇందుకూరుపేట, జూన్ 28, ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట-1లో శుక్రవారం ఉదయం 6గంటలకు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి తెలిఆరు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## జగనన్న సురక్షను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలి



**కోవూరు, జూన్ 28 ప్రభాతవార్త:** వలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ ఉద్యోగులు సమిష్టి కృషితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో బుధవారం వలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ ఉద్యోగులకు జగనన్న సురక్షపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ప్రతి ఇంటిలో ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ఈ సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టి మండలానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## ఆటలపై విద్యార్థులు దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 28 ప్రభాతవార్త** : ప్రతి విద్యార్థి కేవలం చదువే కాకుండా ఆట, పాటలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏఎంవో శాంతకుమారి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని చక్కిరాలదిబ్బ గిరిజన ప్రాథమిక పాఠశాలకు బుధవారం సమగ్ర శిక్ష ఏపీసీ సీహెచ్ ఉషారాణి సహకారంతో స్పోర్ట్స్ మెటీరియల్ కిట్, వ్యాయామ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి ఆటలు ఎంతో దోహదపడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆట పాటలతో కూడిన బోధనను అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ ఏపీసీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ రాధమ్మ, మహిళా పోలీస్ మాధవి, వెల్‌ఫేర్ ఎడ్యుకేషనల్ సెక్రటరీ అశోక్‌కుమార్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు హరిణి, అంగన్‌వాడీ కార్యకర్త శైలజ ఉన్నారు. అనంతరం చెంచమ్మతోపు గిరిజన కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యాకానుక పంపిణీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు.

## డాక్టర్ మాధవీలతను ఆదర్శంగా తీసుకోవాలి




**కోవూరు, జూన్ 28 ప్రభాతవార్త** : విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ పాడి రైతులు పశు సంవర్థక శాఖ ఉద్యోగుల మనస్సులను గెలుచుకున్న పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మాధవీలతను ఆదర్శంగా తీసుకోవాలని కోవూరు పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో ఏడీగా పనిచేస్తూ నెల్లూరుకు బదిలీ అయిన డాక్టర్ మాధవీలతకు బుధవారం ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదని, అయితే పనిచేసే చోట మనం చేసిన మంచి పనులు ఎప్పుడూ నిలిచిపోతాయన్నారు. ఆ దిశగా ప్రతి ఉద్యోగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సన్మాన గ్రహీత డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పాటు కోవూరు పశు వైద్యశాల సబ్ డివిజన్ పరిధిలోని పశు వైద్యులు, పశు సహాయకులు , గోపాలమిత్రులు, పాడి రైతులు ఇచ్చిన సహకారం మరువలేనిదన్నారు. అదేవిధంగా ఈ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఏవో సజ్జాద్, సహకారం మరువలేనిదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి, డాక్టర్ వాణి మోహన్ పలు సూచనలు చేశారు. అనంతరం పశు వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు , సహాయకులు, గోపాలమిత్రులు, పాడి రైతులు ఆమెను శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యుద్దీపాల వెలుగులో సాయిబాబా దేవస్థానం

**కోవూరు, జూన్ 28 ప్రభాతవార్త** : కోవూరులోని జాతీయ రహదారి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 21వ గురుపౌర్ణిమ సప్తాహ మహోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్‌స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం , శ్రీ సాయి సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. బుధవారం ఈ కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన నారా వెంకటేశ్వర్లు దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా సాయినామ భజన, సంకీర్తన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సాబిర్‌ఖాన్ సుధాకర్





**నెల్లూరు జూన్ 28, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, నెల్లూరు పార్లమెంటు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, అల్లాబక్షులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీధర్‌రెడ్డిని వారు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలను అందించి సత్కరించారు.

## ఎంఇవో, ప్రధానోపాధ్యాయులకు సత్కారం



**బిట్రగుంట, జూన్ 28 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఎంఇవోగా పనిచేస్తున్న జయంతిబాబు ఇటీవల గుంటూరు జిల్లా తెనాలికి బదిలీ కావడం, విశ్వనాథరావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు చెంచులక్ష్మి బదిలీ కావడంతో పాటు బదిలీ అయిన సహచర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విశ్వనాథరావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కావలి ఉప విద్యాశాఖాధికారి యం.హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో అంకితభావంతో మండలంలో పనిచేసి విద్యా రంగంలో సత్ఫలితాలు రాబట్టేందుకు వారు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో గత ఏడాది నుండి ప్లస్ 2 ఇంటర్ విద్య ప్రవేశపెట్టారని దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకునేలా వారి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ పాఠశాలకు ఇంటర్ విద్య కోసం వచ్చే చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ఆర్టీసి సర్వీసును ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఇవో జయమ్మ, కావలి, దగదర్తి ఎంఇవోలు శ్రీధర్, భాస్కర్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్‌ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంగారెడ్డిపాళెంలో ఉచిత వైద్యశిబిరం



**సంగం జూన్ 28 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన సెమ్‌క్రాప్, సేవామెబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బి.పి, షుగర్ తదితర వ్యాధులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సుమారు 50 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అరుణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ శంకర్‌రెడ్డి, డాక్టర్ ఏ ఉత్తేజ్, సుశీల, వైద్యసిబ్బంది మాలతీ, విజయ్, శరత్‌కుమార్, ఓ మైడికల్ యూనిట్ వాలింటరీలు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై మహాధర్నాను జయప్రదం చేయండి



**బిట్రగుంట, జూన్ 28 ప్రభాతవార్త** రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరితో ఇబ్బందులు పడుతున్న రైతాంగ సమస్యలపై ఈ నెల 30వ తేది విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం కమిటీ అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు పిలుపునిచ్చారు. మండల సిపియం కార్యాలయంలో బుధవారం మండల రైతు సంఘం కార్యదర్శి తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసిందని విమర్శించారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సమస్యల పట్ల ఇదే దోరణి అవలంభించడం దారుణమన్నారు. రైతు సంక్షేమం కోసం 3 కోట్ల రూపాయలతో రివ్వాలింగ్ ఫండ్ ఏర్పాటు చేసి రైతులకు ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేసి కనీస మద్దతు ధర చెల్లిస్తామని చెప్పి ఆచరణలో అమలు చేయలేదని దుయ్యబట్టారు. పాడి రైతులకు లీటరుకు 4రూపాయలు అదనంగా సొసైటీల ద్వారా అందిస్తామని చెప్పి అందించలేదన్నారు. ఈ సమస్యలతో పాటు పలు డిమాండ్లతో ఈ నెల 30న విజయవాడలో మహాధర్నా జరుగుతుందని దానిలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు ధర్నాకు సంబంధించిన గోడపత్రికను సమావేశంలో ఆవిష్కరించారు. మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, గడ్డం వెంకయ్య, జిల్లా నేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై అవగాహన



**సంగం జూన్ 28 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాలెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి 11 అంశాలపై ప్రజలకు అవగాహనా కల్పించాలని, వారికి అవసరమైన సర్టిఫికేట్లు వచ్చే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమం అని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ అరుణ, వాలింటరీలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన

**బిట్రగుంట, జూన్28, ప్రభాతవార్తః** మండలకేంద్రమైన బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మారకద్రవ్యాలు మత్తుపదార్థాలు వినియోగంవల్ల కలిగే అనర్ధాలపై బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కావలి ఎక్సైజ్ సి.ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు మారకద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్ధాలగురించి విద్యార్ధిని, విద్యార్ధులకు వివరించారు. తొలుత అలవాటుగ మారి వీటికిబానిసలై జీవితాలని పాడుచేసుకోవద్దని ఆయన ఈసందర్భంగ విద్యార్ధిని, విద్యార్ధులను హెచ్చారించారు. మారకద్రవ్యాల వినియోగం విక్రయం చట్టరీత్యా నేరమనివీటిని ఎవరైనా ప్రోత్సహించిన తమకు టోల్‌ఫ్రీ నెంబర్‌ద్వార ఫిర్యాదుచేయాలని సూసించారు.

## మండల సర్వసభ్య సమావేశం

**అల్లూరు, జూన్ 28 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలాధ్యక్షురాలు దర్శిగుంట శశిరేఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో శ్రీదేవి, తహశీల్దార్ చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. అనంతరం మండలాధ్యక్షురాలు శశిరేఖ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో మంచినీరు, కరెంటు సమస్యలు వున్నాయని ఎవరైనా ఈ సమస్యలపై అధికారులకు ఫోన్లు చేస్తే సకాలంలో స్పందించాలని కోరారు. కరెంటు స్తంభాలకు దగ్గరగా వున్న చెట్లను తొలగించాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎంపిడివో మాట్లాడుతూ హౌసింగ్‌కు సంబంధించి 21 లేఅవుట్లు నుడాలో మంజూరై వున్నాయని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం జులై 1 నుండి ఆగస్టు వరకు షెడ్యూల్ చేయబడిందని తెలిపారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు సురేంద్ర, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, వ్యవసాయాధికారి పి.వేణుగోపాలరావు, ఎపియం ప్రసాద్, హౌసింగ్ ఎఇ జలీల్, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బలిజ విద్యార్థుల నుంచి స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు

**కావలి, జూన్ 28 ప్రభాతవార్త** జిల్లా పరిధిలో 10వ తరగతి నుంచి బిటెక్ వరకు 80 శాతం ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి కావలి బలిజ, కాపు సంక్షేమ సంఘం స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తోట వెంకట శేషయ్య తెలిపారు. 10వ తరగతి, జూనియర్ ఇంటర్ విద్యార్థులు ఒక్కొరికి 2000, పాలిటెక్నిక్ విద్యార్థులకు 2,500, బిటెక్ విద్యార్థులకు 5000 ప్రతిభా పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు.

**CHANGE OF NAME**

NANDIMALA PADMA (Old Name) Resident of D.No. 24/2/2026, 11th Cross Road, MSR Nagar, SPSR Nellore Dist. - 524 003 (A.P.) Hear by declare that I have changed my Sure Name as **NANDIMELA PADMA** (New Name) W/o. Nandimela Narasimha Rao

## జొన్నవాడ గ్రామ పంచాయితీ కార్యాలయం

ఆర్.సి.నెం. 03/2023 | **బహిరంగ వేలం ప్రకటన** | తేది: 28.06.2023

తేది 7/7/2023 న ఉదయం 11.00 గంటలకు జొన్నవాడ గ్రామ పంచాయితీ కార్యాలయం నందు జొన్నవాడ గ్రామంకు వచ్చు ప్రైవేటు వాహనముల నుండి రుసుము వసూలుచేయు హక్కు 2023-24 సం॥నకు బహిరంగ వేలం జరుపబడును.

| నెం | వేలం వివరము | నిర్ణయించిన మద్దతు ధర | లీజు కాలము | ధరావత్తు చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|
| 1 | ప్రైవేటు వాహనముల నుండి రుసుము వసూలు హక్కు | 1,30,000/- | వేలం తేది నుండి 30.06.2024 వరకు | 25,000/- |

బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వ్యక్తి నేరుగా హాజరై ధరావత్తు చెల్లించి వేలం నందు పాల్గొనవలెను. 2) వేలం శ్రీ డివిజనల్ పంచాయితీ అధికారి కావలి వారి ఉత్తర్వులు అనుసరించి జరుపబడును.( LDIS No:136/తేది 27.06.2023 మేరకు). 3) ఇతర వివరములు కార్యాలయ పని వేలల్లో సెలవు అయిన మరుసటి కార్యాలయపు పని రోజుల్లో బహిరంగవేలం నిర్వహించబడును.

సం/- టి.నారాయణరావు
పంచాయితీ కార్యదర్శి, జొన్నవాడ గ్రామం.

## పొదుపు కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు



**సంగం జూన్ 28 ప్రభాతవార్త** సంగంలోని పొదుపు కార్యాలయంలో పొదుపు సభ్యులకు క్రెడిట్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిపిఎం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు పొదుపు మహిళలకు వ్యక్తిగత రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పొదుపు మహిళలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని వారు తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రభుత్వం ఈకార్యక్రమంపై ప్రత్యేక దృష్టిపెట్టిందని అన్నారు. ఎపిజిబి బ్యాంకు మేనేజర్ బాలకృష్ణారెడ్డి ,కెనరాబ్యాంకు మేనేజర్ సందీప్‌రెడ్డి, ఎపిఎం విజయలక్ష్మీ, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి



**కావలి రూరల్, జూన్ 28 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అర్హులకు అందించాలని కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ తెలిపారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి సచివాలయ పరిధిలో బుధవారం వాలంటీర్లకు గ్రామ వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ ప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించి రాబోవు ఎన్నికలలో మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. అలాగే రైతులకు అండగా నిలిచి వారికి అన్ని విధాల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి, బోగోలు మండలాల వాలంటీర్ల ఇన్‌చార్జ్ మనోజ్, కావలి రూరల్ మండల సచివాలయాల కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు, కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరినాయుడు, వైసిపి నాయకులు అంకబాబు, సురేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాతబిట్రగుంట ఉన్నతపాఠశాలకు బస్సుసౌకర్యం



**బిట్రగుంట, జూన్28, ప్రభాతవార్తః** బోగోలు మండలం పాతబిట్రగుంట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు బుధవారంనుంచి విద్యార్థులకోసం రెండు ఆర్.టి.సి సర్వీస్‌లను కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు ప్రారంబించారు. ఒకటి ముంగమూరు కడనూతల కొండబిట్రగుంట మీదుగ పాతబిట్రగుంటకు, రెండవసర్వీస్ తాళ్ళూరు నుంచి తాళ్ళూరు చైతన్యనగర్ చెంచులక్ష్మీపురం బోగోలు కొత్తూరు కొండబిట్రగుంట మీదుగ పాతబిట్రగుటంకు నడుపు తున్నట్లు ఆర్.టి.సి అదికారులు తెలిపారు. ఈసర్వీసులు నడపడంవల్ల పేదవిద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగ ఉంటున్నందున తల్లి, దండ్రులు పాఠశాల ఉపాద్యాయులు విద్యాకమిటి చైర్మన్లు ఎం.ఎల్.ఎకి కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లకు అవగాహన



**నెల్లూరు సిటీ, జూన్28, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూయనలతో నెల్లూరు రూరల్ 23వ డివిజన్ పరిధిలోని పడారుపల్లిరాజు వారి వీధి, పోలేరమ్మచెట్టు వీధి1, పోలేరమ్మచెట్టు వీధి2, ఇందిరమ్మకాలనీ సచివాలయాలలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా) ఆధ్వర్యంలో వాలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ క్లస్టర్‌కు సంబంధించి పథకాలు రాని అర్హులకు సమస్య ఏమిటి అని తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా కులం సర్టిఫికెట్, ఆదాకం సర్టిఫికెట్ ,జగన, మరణ సర్టిఫికెట్లు, మ్యారేజ్ సర్టిఫికెట్లుతో పాటు ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి పుల్లారెడ్డి, మండల కన్వీనర్ మోయిళ్ళ సురేష్‌రెడ్డి, ఏఎల్‌ఓ రాజేష్, ఎమ్ఎల్ఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన సిఐ



**ఉదయగిరి జూన్ 28 ప్రభాతవార్త** ఉదయగిరిలో మండంలోని మేకపాటి రాజ మోహన్‌రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలో ఉదయగిరి సిఐ వి. గిరిబాబు తన సిబ్బందితో ఉదయగిరి నియోజకవర్గ ఇన్ చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు .పుష్పగుచ్ఛం అందించారు. నియోజక వర్గం లోని పలు అంశాలపై వారు చర్చించుకున్నారు.

## జాతర మహోత్సవంపై ప్రత్యేక సమీక్ష



**కోవూరు, జూన్ 28 ప్రభాతవార్త** : కోవూరు మండలం వేగూరు గ్రామంలో ఆదివారం నిర్వహించనున్న గ్రామ దేవత ఆర్వేటమ్మ జాతర మహోత్సవ కార్యక్రమాలను ప్రశాంతంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించేలా నిర్వాహక కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక సీఐ కార్యాలయంలో బుధవారం ఈ ఉత్సవాలకు సంబంధించిన నిర్వాహకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతర కార్యక్రమాల్లో ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని వారికి సూచించారు. అదేవిధంగా పోలీస్‌శాఖ అనుమతితోనే మైక్, ఏర్పాట్లను చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, ఎస్ఏఎం క్యాటరింగ్ అనేత మహేష్, అమర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి. వెంకటేశ్వరరావు ఉన్నారు.

## 2న కాకుపల్లిలో ప్రారంభం కానున్న పాదయాత్ర



**నెల్లూరు జూన్ 28, ప్రభాతవార్త-వైద్యం** యువగళం పాదయాత్ర జులై 2న రూరల్ నియోజకవర్గంలోని కాకుపల్లిలో మధ్యాహ్నం 2గంటల 30నిమిషాలకు ప్రారంభం అవుతుందని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లోకేష్ చేపట్టిన పాదయాత్ర సన్నాహక ఏర్పాట్లపై 13 డివిజన్ల నేతలతో సమావేశం కోటంరెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర నభూతో నభవిష్యత్తు అన్న రీతిలో రాష్ట్రంలో మరెక్కడా జరగని రీతిలో రూరల్‌లో జరిపిస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కష్టపడి ఈ పాదయాత్ర నాది అనే ఆలోచనతో లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు నియోజకవర్గ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరి సిఐని అభినందించిన ఎస్‌పి



**ఉదయగిరి జూన్ 28 ప్రభాతవార్త** నియోజవకర్గ కేంద్ర మైన సర్కిల్ కి సంబందించి సిఐ వి.గిరిబాబు బాద్యతలు చేపట్టినప్పటి నుండి సర్కిల్ పరిధిలోని జరుగుతున్న ప్రదానమైన నేరాల పరిష్కారంలో ఆయన ఎంతో చాకచక్యంగా పరిష్కరించగా ఆయనను జిల్లాఎస్‌పి డాక్టర్ కె. తిరు మలేశ్వర్‌రెడ్డి జిల్లా పోలీస్ కార్యలయంలో ప్రశంసా పత్రంతో అభినందించారు. ఇటీవల ఆదార్‌ఎనోబుల్ పేమింట్ సర్వీస్, ఆన్‌లైన మోసాలకుపాలుపడుతున్న పది మంది ముద్దాయిలను చాకచక్యంగా అరెస్టు చేసి వారి నుండి తగిన సమాచారంతో సైబర్ నేరాలు జరగకుండా నిరోదించినందుకు గాను ఎస్‌పి అభినందించారు.

## ముత్తుకూరు పోలీస్‌శాఖను కొనియాడిన ఎస్పీ



**ముత్తుకూరు, జూన్28, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి జిల్లా పోలీస్ అధికారుతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ముత్తుకూరు పోలీస్‌స్టేషన్‌కు ఇటీవల ప్రాపర్టీ కేసులో రికవరీ, బెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాల్లో రివార్డు ప్రక టించడం జరిగింది. ఈ సందర్భంగా ము త్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి, వారి సి బ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి, అడిషనల్ ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.

## టిడిపి అధ్యక్షుడిని కలిసిన ఇంటూరి



**కందుకూరు, జూన్28, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కందుకూరుపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కించవరపు అ చ్చెంనాయుడుని విజయవాడలోని ఆయన నివా సంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. కందుకూరు నియోజకవర్గంలో జరుగు తున్న పార్టీ కార్యక్రమాల గురించి నాగేశ్వరరావు వివరిం చారు .ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమం, ప్రజల సమస్య లు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కొనసాగించాలని అచ్చెం నాయుడు సూచించారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్రపైన నేతలు చర్చించారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణాల్ని వేగవంతం చేసి పూర్తి చేయాలి



**కావలి, జూన్ 28 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ప్రతిష్టాకరంగా నిర్మిస్తున్న జగనన్న మెగా లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాల్ని త్వరితగతిన పూర్తి చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో బుధవారం జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కాంట్రక్టర్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పేదలందరికి ఇళ్లు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అందులో భాగంగా ఈ జిల్లాలోనే అతిపెద్ద జగనన్న మెగా లేఅవుట్‌కు ముసునూరులో రూపొందించడం జరిగిందన్నారు. అయితే ఈ ఇళ్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతోందన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో అందకపోవడంతో వారు కొంత నిరాశకు లోనయ్యారన్నారు. కాంట్రాక్టర్లను ప్రోత్సహిస్తూ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇటీవల ఎండలు విపరీతంగా వుండటంతో నీటి సమస్య కూడా ఏర్పడిందన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి ఒక పైప్‌లైన్ ద్వారా జగనన్న మెగా లేఅవుట్‌లోని నిర్మాణాలకు నీరు సరఫరా చేసి క్యూరింగ్ సమస్య లేకుండా చర్యలు చేపడతామన్నారు. దాదాపు ఈ లేఅవుట్‌లో పది వేల ఇళ్లు నిర్మించాల్సి వుందన్నారు. ఈ మెగా జగనన్న లేఅవుట్‌కు అప్రోచ్ రోడ్లు, ఆర్చ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. లబ్దిదారులు హాయిగా ఈ ఇళ్ళలో నివసించేలా అన్ని సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించి కాంట్రాక్టర్లకు బిల్లులు అందేలా కృషి చేస్తామన్నారు. అందుచేత కాంట్రాక్టర్లు జగనన్న ఇళ్ళ నిర్మాణాల్ని అత్యంత వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కావలి ఆర్డీవో శీనానాయక్, హౌసింగ్ ఇన్‌చార్జ్ ఇఇ, వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, పరుసు మాల్యాద్రి, చినపుల్లయ్య, కాంట్రాక్టర్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ




**కావలి, జూన్ 28 ప్రభాతవార్త** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని కావలి నలంద విద్యాసంస్థల చైర్మన్ యం.డి.మజహార్ తెలిపారు. కావలి పట్టణంలోని గొల్లమూడివారి వీధిలో వున్న నలంద టాలెంట్ పాఠశాలలో బుధవారం ప్రీ బక్రీద్ పండుగ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా యం.డి.మజహార్ మాట్లాడారు. తమ విద్యాసంస్థలలో విద్యార్థులకు అన్ని పండుగుల విశిష్టతను తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు బక్రీద్ పండుగపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్లు యం.డి.వసీమ్, యం.డి.ఫహీమ్‌లు విద్యార్థులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెహర్‌తాజ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బక్రీద్ ప్రార్దనలు చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నెల్లూరు సిటీ, జూన్28, ప్రభాతవార్త** నెల్లూరు నగరం 3,4వ డివిజన్‌లకు సంబంధించి 3వ డివిజన్ ప్రశాంతి నగర్‌లో 40లక్షలతో సిసిరోడ్లు, 4వ డివిజన్ సత్యనారాయణపురం సెంటర్ వద్ద 40లక్షలతో సిసిరోడ్లు ,డ్రైన్లు నిర్మాణ పనులకు నగర శాస నసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ త్వరలోనే పూ ర్తి చేస్తామని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన ప్రజాసమస్యలన్నింటినీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.

తాను, కార్యకర్తలు, స్థానిక కార్పొరేటర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. టిడిపి నేతలు ఎన్ని అవాస్తవాలు ప్రచారం చేసిన ఎన్నికల్లో తాను పోటీ చేసి గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలను వారి వారి తీరు నచ్చక సీఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెండ్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు సంక్రాంతి అశ్విని, పోలంరెడ్డి లక్ష్మీప్రత్యూ ష, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత మృతిపై సోమిరెడ్డి నివాళి

**మనుబోలు, జూన్28, ప్రభాతవార్త:** మనుబోలు తెలుగుదేశంపార్టీ నాయకుడు పచ్చిపాల జయరామిరెడ్డి పార్థివదేహానికి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. చాలా రోజులుగ అనారోగ్యంతో బాదపడుతున్న జయరామిరెడ్డిమంగళవారం సాయంత్రం మృతిచెందిన విషయం తెలిసిందే బుదవారం అంత్యక్రియలకు సోమిరెడ్డి విచ్చేసి జయరామిరెడ్డి కుమారుడు తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డిని ఓదార్చారు. ఈసందర్బంగ పార్టీ నాయకులతో జయరామిరెడ్డి మృతిపట్ల తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశంపార్టీ వై.సి.పి నాయకుల చాలామంది జయరామిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొ న్నారు.

ఆసమయంలో వై.సి.పినాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విష్‌చేయడం కనిపించింది. టి.టి.పా పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, చేరెడ్డి కోదండరామిరెడ్డి, పద్మనాభరెడ్డి, విడిచెర్ల వెంకటరమణారెడ్డి, వర్దినేని మస్తాన్‌నాయుడు, కరియావుల మధునాయుడు, శివుడు రాజాగౌడు, కలికి రమేష్‌రెడ్డి, చదలవాడ కృష్ణంనాయుడు, దనేకుల రఘురామానాయుడు, నూనె లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు పంపిణి

**మనుబోలు, జూన్28, ప్రభాతవార్త:** ఈఏడాది పదవతరగతి పరీక్షల్లో మండలస్థాయి ప్రధమస్థానంలో వచ్చిన బి తరుణ్ అనే విద్యార్థికి పాఠశాల ఎక్స్ అఫీషియో మెంబర్ 10వేలరూపాయల నగదు బహుమతి అందించారు. గత ఏడాదికూడా 5వేల రూపాయలు స్కూలు విద్యార్థికి అందజేసిన సంగతి తెలిసిందే ఈసందర్బంగప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు ఇంటర్‌మీడియట్‌లో కూడా ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే మనుబోలు ఉన్నతపాఠశాలలో ప్రదమ, ద్వితీయ, తృతీయ విద్యార్దులకు మెడల్, నగదు బహుమతి, ప్రశంశాపత్రాలు అందజేశారు. తరుణ్‌కు గోల్డ్ మెడల్, 3వేల రూపాయల నగదును జట్.పి.టి.సొ చిట్టమూరు అనితమ్మ చేతులమీదుగ అందించారు. రెండవస్థానంలో జాహ్నవికి రచిత పదకం 2వేల రూపాయల నగదును వైస్.ఎం.పి.పి తిక్కవరపు వెంకటరమణారెడ్డి అందజేశారు. మూవడ ర్యాంక్ సాధించిన వెందోటి హరీష్‌కు కాంస్యపదకం వెయ్యిరూపాయల నగదును, ప్రశంశా పత్రాలను సర్పంచ్ కంచి పద్మమ్మ అందజేశారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం డేవిడ్, ఎం.పి.టి.సి రాజేశ్వరమ్మ, వై.సి.పి సీనియర్ నాయకులు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, టీచర్లు లక్ష్మీకాంతారావు మురళీధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, బలరామయ్య, అంజయ్య, రమణారెడ్డి, మహమ్మద్‌రఫి తదితరులు పాల్గొన్నారు.

## రుణాలకు లబ్దిదారుల ఎంపిక ఇంటర్వ్యూలు



**జలదంకి, జూన్ 28, ప్రభాతవార్త:** పొదుపు సంఘాల్లోని మహిళలకు ఉమెన్స్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్‌కింద రుణాలు అందించేందుకు అబ్దిదారుల ఎంపిక ఇంటర్వ్యూలు నిర్వహించారు. పలు గ్రామాలోని పదుపుసంఘాలలోని సభ్యులు ఈఋణాలు కోరుతు ధరఖాస్తుచేసుకొన్నారు. వ్యక్తిగతంగ గేదెలు, గొర్రెలు ,పిండిమిల్లు తదితర యూనిట్లు మంజూరు చేస్తారు. వీటికై బుధవారం స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయ సమావేశపు మందిరంలో జలదంకి యూనియన్ బ్యాంక్, చింతలపాళెం ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు, బ్రాహ్మణక్రాక ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేశారు. మొత్తం మండలానికి 20 యూనిట్లు టార్గెట్లు కాగ అందుకు రెండులో 2లక్షలనుంచి 10లక్షలవరకు యూనిట్ కాస్ట్ వుంటుందని ఆపదక ఎ.సి మదుసూదన్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎ.పి.ఎం శ్రీధర్, సి.సిలు, వి.ఒ.ఎలు తదితర మహిళలు హాజరయ్యారు.

## అధికారుల పనితీరుపై ఆగ్రహం



**వరికుంటపాడు, జూన్28, ప్రభాతవార్త:** జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీర్ల పనితీరు సరిగలేకపోవడం విధులకు డుమ్మాకొట్టడంతో సర్వేపూర్తి సక్రమంగ జరగలేదని సచివాలయ ఉద్యోగులు మండలస్థాయి అదికారులు సర్వే పూర్తిచేయడంలో విఫలమయ్యారన్న కారణంగ కందుకూరు సబ్‌కలెక్టర్ షోబిత అదికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తూనే ఇద్దరు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేయడం, ముగ్గరు వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. బుదవారం మండంలోని తోటలచెరువుపల్లి సచివాలయ పరిధిలో రెండవరోజు జరుగుతున్న సగనన్న సురక్ష ఇంటింట సర్వేను సబ్‌కలెక్టర్ షోబిక పరిశీలించి అదికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఏవాలంటీర్ పరిధిలో ఎన్ని ఇళ్ళు వున్నాయి, ఏంతమంది సర్వేపూర్తిచేశారని అడుగగ ఎక్కువమంది వాలంటీర్లు తమ, తమ పరిధిలోవున్నవారు వలసలకు వెళ్ళారనిఇళ్ళకు తాళాలు వేసివున్నారని చెప్పడంతో సబ్‌కలెక్టర్ వాలంటీర్లపై ఆగ్రహాన్ని వ్యక్తంచేసింది. అనంతరం ఎం.పి.డి.ఒ కార్యాలయంలో సచివాలయ ఉద్గోగులు వాలంటీర్లకు జగనన్న సురక్షపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మాట్లాడుతు జగనన్న సురక్షకు సంబందించి పంచాయతీ కార్యదర్శులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సర్వేను రెండురోజుల్లో పూర్తిచేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ విజయ భాస్కర్‌రావు, తహసిల్‌దార్ సయ్యద్ ఇక్బాల్, ఎం.ఇ.ఒ షావుద్దీన్, ఎ.పి.ఒ హజరత్, ఎ.ఒ రవికుమార్, ఎ.పి.ఎం వైనారూత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై కుక్కదాడి



**వరికుంటపాడు, జూన్28, ప్రభాతవార్త:** పాఠశాలలో మద్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థిపై కుక్కదాడిచేయగ విద్యార్థికి గయాలైన సంఘటన తూర్పుచెన్నంపల్లి ప్రాదమిక పాఠశాలలో బుదవారం జరిగింది. గ్రామానికి చెందిన బక్కా సంజయ్ పాఠశాలలో మూడవతరగతి చదువుతున్నాడు. అందరి విద్యార్దులతో మద్యాహ్న భోజనంచేస్తుండగ కుక్కదాడిచేసి ముఖంపై గాయపరచింది. వెంటనే విద్యార్దులు ఉపాద్యాయులకు తెలియపరచగ అప్రమత్తమైన ఉపాద్యాయులు గాయాన్ని శుబ్రపరచితలి దండ్రులకు తెలియపరచగ వారు హుటాహుటిన చికిత్సకై బిడ్డను పామూరు వైద్యశాలకు తరలించారు. గ్రామస్తులు ఉపాద్యాయుల నిర్లక్షంతోనే ఈఘటన చోటుచేసుకుందని ఉపాద్యాయులపై వాదనకు దిగారు.

## దేవాలయ నిర్మాణానికి కాకర్ల చేయూత

**వరికుంటపాడు, జూన్28, ప్రభాతవార్త:** మండలంలోని తూర్పుబోయమడుగుల గ్రామంలో చిలకపాటి వంశస్తుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నాగరపమ్మ ఆలయానికి కాకర్లట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ 25వేల రూపాయలను అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నట్లు గ్రామ యువజన నాయకుడు మాగంటి మాలకొండయ్య తెలిపారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల సమస్యల పరిష్కారంకోసం కాకర్లట్రస్ట్ సేవలను అందిస్తు ప్రజలనుంచి మన్ననలను పొందుతుందన్నారు. కాకర్ల సురేష్ చేస్తున్న కార్యక్రమాలపట్ల నియోజకవర్గంలోని ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## టిడ్కో ఇళ్ళను పేదలకు ఎందుకు ఇవ్వలేదు



**నెల్లూరు జూన్ 28, ప్రభాతవార్త-వైద్యం** పేదలకు చెందాల్సిన టిడ్కో ఇళ్లను ఎందుకు ఇవ్వలేదో ఓట్లు వేసిన ప్రజలకు అనిల్ సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచ్చి మాట్లాడుతూ టీడీపీ హయాంలో పేదవాడికి ధనవంతులతో సమానంగా ఉండే ఇళ్ళను ఇవ్వాలనే సంకల్పంతో నగర కార్పొరేషన్‌లో 35వేల కుటుంబాలకు ఇళ్ళను మంజూరు చేసి నిర్మాణాలు చేపడితే ప్రజల దురదృష్టం కొద్దీ జగన్ అధికారంలోకి రావడంతో ఆ పథకాన్ని మూలపడేసి ప్రజల నోట్లో మట్టిగొట్టారు. 2018లో ప్రారంభించి 2020 నాటికి పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకుని ముందుగా వెంకటేశ్వరపురంలో 4800 ఇళ్ళు 95శాతం పూర్తి చేసిందన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో లబ్దిదారులకు ఇవ్వలేకపోయింది. లక్ష రూపాయలు కట్టించుకున్న 1872 మందికి ఏ కారణం లేకుండా పేదలకు ఇళ్ళు ఇవ్వకుండా రద్దు చేశారని ప్రశ్నించారు. జగన్ ఎన్నికల ముందు ఉచితంగా ఇళ్ళను ఇస్తామని మోసం చేశాడన్నారు. ఇళ్ళు ఇవ్వకపోగా కొందరినైతే బ్యాంకు రుణాలను చెల్లించమని లబ్దిదారులను ఒత్తిడి చేస్తున్నారన్నారు. నారాయణ టిడ్కో ఇళ్ళలో రూ.300కోట్లు అవినీతి చేశాడని మాట్లాడుతున్న అనిల్ 4ఏళ్ళ మూడునెలలుగా మీరు అధికారంలోకి ఉన్నారు కదాని నారాయణ అవినీతిని ఏమి బయట పెట్టావని అడుగుతున్నామన్నారు. మాట మాట్లాడితే బూతులతో అందరిని అసభ్యంగా మాట్లాడుతున్నావని, ఆనోరే రేపు నిన్ను ఓడించేదన్నాడు. జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, పిట్టి సత్యనాగేశ్వరరావు, మొయినుద్దీన్, మహేం ద్రరెడ్డి, ప్రశాంత్, తానే మస్తాన్, శ్రీకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, పెనుబర్తి సాయి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కోవూరు చైతన్య రథ యాత్రలో పాల్గొన్న కావలి మాలేపాటి



**కావలి, జూన్ 28 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గంలో టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన భవిష్యత్‌కు గ్యారంటీ-చైతన్య యాత్ర కార్యక్రమంలో కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. వైసిపి నేతల అవినీతి, అరాచకాలపై విమర్శలు గుప్పిస్తూ సెల్ఫీ ఛాలెంజ్‌కు దిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అతిరథ మహారథులతో మాలేపాటి పాల్గొని ప్రత్యేకతను చాటిచెప్పారు.